క్లుప్తంగా

సీఎంకు కృతజ్ఞతలు


సాగర్‌రెడ్డి

కోట: రాష్ట్రంలో ఆక్వా రైతుల కష్టాలను గుర్తించి, విద్యుత్ చార్జీలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఏఐఎస్‌హెచ్‌ఏ జిల్లా అధ్యక్షుడు దువ్వూరు సాగర్‌రెడ్డి తెలిపారు. బుధవారం కోటలో ఆయన మాట్లాడుతూ ఆక్వాసాగుకు కరెంటు యూనిట్ ధర రూ.1.50గా ప్రభుత్వం ప్రకటించడంతో ఆక్వారంగానికి ఊపు వచ్చిందన్నారు. తిరిగి ఆక్వారంగం పుంజుకునేందుకు దోహదపడుతుందన్నారు. ఏఐఎస్‌హెచ్‌ఏ సెక్రటరీ జితేష్, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడల్లో ప్రతిభ సాధించాలి

కోట: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభ సాధించాలని ఎన్‌బీకేఆర్ ఐఎస్టీ డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి అన్నారు. విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలో మూడు రోజులుగా జరుగుతున్న వార్షిక స్పోర్ట్స్‌మీట్ బుధవారంతో ముగిసింది. వివిధ అంశాల్లో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలకు ఆయన బహుమతి ప్రదానం చేశారు. పీడీ మల్లికార్జున రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రెండోరోజు పింఛన్ల పంపిణీ

చిల్లకూరు: మండలంలోని పలు గ్రామాల్లో వలంటీర్లు రెండో రోజైన బుధవారం కూడా పింఛన్లు పంపిణీ చేశారు. మండలంలోని నెలబల్లిరెట్టపల్లెలో దీర్ఘ కాలిక వ్యాధితో బాధపడుతున్న కన్నా కృష్ణయ్యకు ఇంటికి వలంటీర్ బాలిపాక వాణి వెళ్లి పింఛన్ నగదు అందించారు.

ఎస్‌ఐపై దాడి అవాస్తవం

గూడూరు: ఎస్‌ఐపై స్మగ్లర్ల దాడి చేశారంటూ సోషల్ మీడియాలో వస్తున్న కథనాలు అవాస్తమని, స్మగ్లర్లను పట్టుకోవాలనే క్రమంలో, జీప్ ఇంజిన్ ఆపకుండా దూకేసే క్రమంలోనే ప్రమాదం జరిగిందని డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఆయన బుధవారం రూరల్ సీఐ దశరథరామారావుతో కలసి విలేకరులతో మాట్లాడారు. ఎర్రచందనం స్మగ్లింగ్ జరుగుతుందన్న సమాచారంతో డక్కిలి ఎస్‌ఐ నాగరాజు వారి వాహనాన్ని వెంబడించారన్నారు. ఎల్లావజ్జలపల్లె (బ్రాహ్మణపల్లె) వద్ద స్మగ్లర్లలో ఇద్దర్ని పట్టుకునే క్రమంలో జీప్‌ను కూడా ఆపకుండా దూకేయడంతో, ఆ జీప్ అదుపు తప్పి ఎస్‌ఐపైకి దూసుకెళ్లడంతో గాయపడ్డాడని చెప్పారు.

ముగిసిన శిక్షణ

దొరవారిసత్రం: పూలతోటలో జిల్లా మత్స్య శాఖ అధికారులు చేపల ఉత్పత్తిపై మూడు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయి. శిక్షణ పొందిన వారికి జిల్లా మత్స్యశాఖ అధికారి చాంద్‌బాషా సర్టిఫికెట్లు అందజేశారు. రఘుబాబు పాల్గొన్నారు.

అభివృద్ధిని ప్రజలకు వివరించండి

సూళ్లూరుపేట రూరల్: గృహసారథులు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిపై ప్రజలకు వివరించాలని మండల జేసీఎస్ ఇన్‌చార్జి మంద దేవేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండంలోని కోటపోలూరు సచివాలయంలో జగనన్నే మా భవిషత్‌పై సమావేశం నిర్వహించారు. నేతలు బద్దెపూడి మోహన్‌రెడ్డి, వీరాస్వామి, గో వర్ధన్, సచివాలయాల కన్వీనర్లు ఎర్రం కృష్ణ మనోజ్ నాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఆహారపదార్థాల చోరీ

తడ: మండలంలోని మాంబట్టు సెజ్‌లో ఉన్న అపాచి బూట్ల పరిశ్రమ క్యాంటిన్‌లో ఆహార పదార్థాలు చోరీ జరిగిందని బుధవారం పరిశ్రమ సెక్యూరిటీ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ శ్రీనివాసులు రెడ్డి కథనం మేరకు.. పది బస్తాలు బియ్యం, 10 టిన్నులు నూనె, మూడు బస్తాల కందిపప్పు, చింతపండు పచ్చడితో పాటు రూ.1.85 లక్షల విలువ గల ఇత్తడి వస్తువులు గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

అరుణాచలానికి బస్సులు

కోట: అరుణాచలం (తిరువణ్ణామలై)లో గిరి ప్రదక్షిణకు వెళ్లే భక్తుల కోసం బుధవారం కోట నుంచి రెండు సర్వీసులను వాకాడు డిపో మేనేజర్ మధుశేఖరరెడ్డి ప్రారంభించారు. ట్రాఫిక్ సూపర్‌వైజర్ చెంచమ్మ, జార్జ్ పాల్గొన్నారు.

ఎస్‌ఐకి నేదురుమల్లి పరామర్శ

వెంకటగిరి: ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్టు సందర్భంగా వాహనం ఢీకొని గాయపడి నెల్లూరులో చికిత్స పొందుతున్న డక్కిలి ఎస్‌ఐ నాగరాజును బుధవారం నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి పరామర్శించారు. ఎస్‌ఐ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగితెలుసుకున్నారు.

ప్రభుత్వ పనితీరు ప్రజలకు వివరించండి


నాయుడుపేటలో మా నమ్మకం నువ్వే జగనన్న కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సంజీవయ్య

పెళ్లకూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించి చెప్పాలని ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడు కిలివేటి సంజీవయ్య సూచించారు. బుధవారం దిగువచావలిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హారతులు పట్టి, స్వాగతం పలికారు. గడప గడపకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను అందజేశారు. సర్పంచ్ శ్రీపతి ధన లక్ష్మి పాల్గొన్నారు.

మోసాల్లో బాబుకు 14 ఏళ్ల అనుభవం

అబద్ధాలు చెప్పడం, రాష్ట్ర ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబుకు 14 ఏళ్ల అనుభవం ఉందని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. బుధవారం పెళ్లకూరు చాగణం ట్రస్టు ప్రాంగణంలో వైఎస్సార్ ఆసరా మూడో విడత పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని 648 పొదుపు సంఘాలకు రూ.4.38 కోట్ల నమూనా చెక్కును అందజేశారు. అనంతరం సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ శేఖర్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, ఎంపీటీసీ సభ్యురాలు శ్యామలమ్మ, తడగల వాణి, పార్టీ మండల కన్వీనర్ ఎం సుధాకర్, రఘునాయుడు, నాయకులు ఎస్ చైతన్యకృష్ణారెడ్డి, సీ మధుసూదన్ నాయుడు, శ్రీనివాసులు, రాంబాబు, సురేష్‌రెడ్డి, గురవయ్య, కృష్ణయ్య, చంద్రయ్యనాయుడు, అమరేంద్రరెడ్డి, కుమారస్వామి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల ఆశయాల సాధనకు కృషి

నాయుడుపేటటౌన్: జగ్జీవన్‌రామ్, అంబేద్కర్ వంటి మహనీయుల ఆశయాల సాధనకు కృషి చేద్దామని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పిలుపునిచ్చారు. నాయుడుపేటలో జరిగిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నా రు. అనంతరం జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించారు. ఎన్‌డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కౌన్సిలర్ పాలేటి నాగార్జున, మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, పార్టీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా వెంకటరమణారెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు.


పెళ్లకూరులో ఆసరా నమూనా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

కరపత్రాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నాయుడుపేటలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య బుధవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరించారు.

బాబుకు ఓట్లు అడిగే దమ్ము ఉందా?

దొరవారిసత్రం: ఓటర్లను ఓట్లు అడిగే దమ్ము చంద్రబాబుకు ఉందా? అని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సవాలు విసిరారు. దొరవారిసత్రం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం పొదుపు సంఘాల మహిళలకు మూడో విడత వైఎస్సార్ ఆసరా రూ.4,43,37,431 కోట్ల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట చెంగాళమ్మ ట్రస్టు బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి, మండల కన్వీనర్ శ్రీనివాసులరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రమేష్ పాల్గొన్నారు. డీవీ సత్రం ఎంపీడీఓ కార్యాలయంలో బాబుజగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అర్హతే కొలమానంగా సంక్షేమ పథకాలు


జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు, దేవసేనమ్మ


జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్ రావు

గూడూరు: పార్టీకతీతంగా అర్హతే కొలమానంగా సంక్షేమ పథకాలను అందజేసిన ఏకైక పార్టీ వైఎస్సార్ సీపీనే అని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు పేర్కొన్నారు. పట్టణంలోని ఆయన నివాసంలో బుధవారం ఎమ్మెల్యే, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ తదితరులతో కలసి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 7 నుంచి 20వ తేదీ వరకూ నిర్వహించే ఈ కార్యక్రమంలో గత ప్రభుత్వానికి, మనందరి ప్రభుత్వానికీ ఉన్న వ్యత్యాసాన్ని వివరిస్తామన్నారు. సమాజంలో నెలకొన్న అసమానతలు తొలగిపోవాలంటే, అది కచ్చితంగా ప్రభుత్వం ద్వారానే సాధ్యమన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యతోపాటు, వైద్యానికి, వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడమేకాకుండా, అన్ని వర్గాల ప్రజలను సమదృష్టితో అక్కున చేర్చుకుంటున్న ఏకైక నాయకుడు ఒక జగన్‌మోహన్‌రెడ్డేనన్నారు. ఇలాంటి మనందరి ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చే దిశగా అందరూ కార్యోన్ముఖులై సైనికుల్లా పని చేయాలని కోరారు. అనంతరం దేవసేనమ్మ, పార్టీ పట్టణాధ్యక్షుడు బొమిడి శ్రీనివాసులు, నాయకులు కోడూరు మీరారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 87 శాతం మందికి సంక్షేమ పథకాలను అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యారం మంజుల, బాలకృష్ణారెడ్డి, ఎం సతీష్‌రెడ్డి, టీ శ్రీనివాసులు, బిక్కు సాహెబ్, శ్రీధర్‌రెడ్డి, మురళీ, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

దళితుల హక్కుల కోసం పోరాడిన మహోన్నతుడు

దళితుల హక్కుల కోసం పోరాడిన మహోన్నతుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు పేర్కొన్నారు. ఆర్‌అండ్ బీ శాఖ కార్యాలయ సమీపంలో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని, ఆయన జయంతిని సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు బుధవారం ప్రారంభించారు. జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు భాస్కర్‌గౌడ్, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ భూములు అందేలా చూడాలి

అర్హత ఉన్న పేదలకు భూములు అందజేసేలా చూడాలని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు కోరారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీఓతో కలసి ఆయన బుధవారం సాయంత్రం అసైన్‌మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భూమి లేని, నిరుపేదలైన వారికి భూములు అందజేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని కోరారు.

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా పథకాలు


సైదాపురం: పొట్టేలు పిల్లను అందజేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

కలువాయి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా పలు పథకాలను ప్రవేశ పెడుతున్నారని వైఎస్సార్ సీపీ వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి అ న్నారు. కలువాయిలో బుధవారం జరిగిన వైఎస్సార్ ఆసరా మూడో విడత సంబరాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. మండలంలోని 675 పొదుపు సంఘాల మహిళలకు రూ.4.91 కోట్ల చెక్కును అందజేశారు. జెడ్పీటీసీ సభ్యులు బి. అనిల్‌కుమార్ రెడ్డి, ఎంపీపీ ఆర్ లక్ష్మీదేవి, వైఎస్ ఎంపీపీ పెంచలనరసారెడ్డి, సర్పంచ్ డి.పెంచలమ్మ, ఏఎబీ చైర్మన్ చల్లా రఘురామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మాదాసు పవన్, పార్టీ మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

రాపూరు: జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం–నువ్వే జగన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాపూరు తెలుగుగంగ అతిథి గృహంలో బుధవారం ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ పోస్టర్లను ఆవిష్కరించారు. రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బత్తిన పట్టాభిరామిరెడ్డి, కలువాయి జెడ్పీటీసీ సభ్యుడు అనిల్‌కుమార్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు దందోలు నారాయణ రెడ్డి, రవికుమార్, రైతు సలహామండలి మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, నేత శశిరెడ్డి పాల్గొన్నారు.


రాపూరు: పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, మేరిగ మురళీధర్

మహిళల ఆర్థికాభివృద్ధే జగన్ ధ్యేయం

సైదాపురం: మహిళల ఆర్థికాభివృద్ధే సీఎం జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి అన్నారు. సైదాపురంలో బుధవారం జరిగిన వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మండలంలోని 745 గ్రూపులకు రూ. 5.27 కోట్లు జమ చేసిందన్నారు. లబ్ధిదారులకు పొట్టేలు పిల్లలను అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మేరిగ ముర ళీధర్, సంగీత నృత్య అకాడమీ చైర్మన్ పొట్టేళ్ల శిరిషా, వైఎస్సార్ సీపీ నేతలు ప్రభాకర్‌రెడ్డి, రామ్‌గోపాల్‌రెడ్డి, అబ్బిరాజు, మాల కొండారెడ్డి, చెముర్తి జనార్దన్‌రాజు, డి శంకరరాజు,ఆదిశేషయ్యనాయుడు, శ్రీనివాసులురాజు ఉపాధ్యక్షురాలు భాస్కర్, సైదాపురం సర్పంచ్ శారదమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు పద్మజ, ఏఎబీ చైర్మన్ జీ శ్రీనివాసులురాజు పాల్గొన్నారు.

పథకాలను గడప గడపకు తీసుకెళ్లండి


కిట్ల పంపిణీలో చైర్‌పర్సన్ దీపిక, నాయకులు

నాయుడుపేటటౌన్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లే కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక సూచించారు. 7వ తేదీ నుంచి జరిగే మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి సంబంధించిన కిట్లను పంపిణీ చేశారు. జేసీఎస్ అర్బన్ కన్వీనర్ చదలవాడ కుమార్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, కలికి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొహమ్మద్ ఫక్రుద్దీన్ ట్రస్ట్ సేవలు అభినందనీయం


చీరలు, లుంగీలు పంపిణీ చేస్తున్న దేవసేనమ్మ

గూడూరు: మొహమ్మద్ ఫక్రుద్దీన్ చారిటబుల్ ట్రస్టు సేవలభినందనీయమని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ పేర్కొన్నారు. స్థానిక షాదీ మంజిల్‌లో రంజాన్ సందర్భంగా 786 మందికి చీరలు, 100 మందికి లుంగీలు మొహమ్మద్ ఫక్రుద్దీన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దేవసేనమ్మ చేతుల మీదుగా బుధవారం అందజేశారు. ఆమె మాట్లాడుతూ మొహమ్మద్ ఫక్రుద్దీన్ ట్రస్టుకు తమ పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా ఏటా రూ.50 వేలు విరాళం ప్రకటించామని, ఈ మేరకు ఆ మొత్తాన్ని అందజేశామన్నారు. దర్గా వెల్ఫేర్ అధ్యక్షుడు రియాజ్ అహ్మద్, అన్వర్‌బాషా, షబ్బీర్, కాలేషా, యస్థానీ, జమీర్, గయాజ్, గోల్డన్ గౌస్, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

సమ సమాజ స్థాపనకు జగ్జీవన్‌రాం ఎనలేని కృషి



నివాళులర్పిస్తున్న ఎస్వీబీసీ చైర్మన్ సాయికృష్ణ యాచేంద్ర, మున్సిపల్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ

వెంకటగిరి: సమ సమాజ స్థాపనకు దివంగత ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ ఎనలేని కృషి చేశారని ఎస్వీబీసీ చైర్మన్ డాక్టర్ వీబీ సాయికృష్ణ యాచేంద్ర తెలిపారు. పట్టణంలో మార్పు స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రాం జయంతి ఘనంగా నిర్వహించారు. తొలుత మోటారుసైకిళ్లు, కార్లతో ర్యాలీ చేశారు. ఎస్వీబీసీ చైర్మన్ డాక్టర్ వీబీ సాయికృష్ణ యాచేంద్ర బుధవారం జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు చిగురుపాటి పవన్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ బాలయ్య, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జి ఢిల్లీ బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్లు ఎస్ బాలయ్య, సీహెచ్ ఉమామహేశ్వరి, విప్ పూజారి లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రామయ్య పాల్గొన్నారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో త్రిభువని సెంటర్‌లో బాబూ జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు నిర్వహించారు.

గూడూరులో..

గూడూరు: పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో జగ్జీవన్‌రాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్డీఓ కిరణ్‌కుమార్ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

కోటలో..

కోట: రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ పద్మావతి, డీటీ మల్లికార్జున్‌రావు ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు.

పెళ్లకూరులో

పెళ్లకూరు: రెవెన్యూ కార్యాలయం, వెలుగు, మండల అభివృద్ధి కార్యాలయాల్లో బుధవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.

ఓజిలిలో..

ఓజిలి: బస్టాండ్ సెంటర్‌లో బాబూ జగ్జీవన్‌రావు జయంతి వేడుకలను మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.

రాపూరులో..

రాపూరు: తెలుగుగంగ అతిథి గృహంలో వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి బాబు జగ్జీవన్‌రావు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

వాకాడులో..

వాకాడు: ఎంపీడీఓ కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ గోపీనాథ్ పాల్గొన్నారు.

చిట్టమూరులో..

చిట్టమూరు: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో బుధవారం భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్‌రావ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

చిల్లకూరులో..

చిల్లకూరు: మండలంలో బాబు జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లమాల సర్పంచ్ కారని శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సైదాపురంలో..

సైదాపురం: జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేస్తామని జేసీఎస్ కన్వీనర్ మన్నారపు రవికుమార్ యాదవ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జరుపుకున్నారు.

సూళ్లూరుపేటలో..

సూళ్లూరుపేట: దళితులకు భూములు ఇవ్వాలన్న మహానుభావుడు జగ్జీవన్‌రామ్ అని సూళ్లూరుపేట ఆర్డీఓ చంద్రముని అన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆర్డీఓ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'రన్ ఫర్ జీసస్' పోస్టర్ల విడుదల


వాల్ పోస్టర్లు విడుదల చేస్తున్న పాస్టర్లు

వాకాడు: గుడ్‌ఫ్రైడే సందర్భంగా ఈ నెల 8వ తేదీన రెండు మండలాల మీదుగా నిర్వహించనున్న రన్ ఫర్ జీసస్ ర్యాలీకి సంబంధించి వాల్ పోస్టర్లను బుధవారం స్థానిక సెయింట్ జేమ్స్ లూథరన్ చర్చిలో విడుదల చేశారు. పాస్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు వేము దినకర్‌బాబు మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన వాకాడు నుంచి కోట వెంకన్నపాళెం మీదుగా క్రాస్ రోడ్డు వరకు రన్ ఫర్ జీసస్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

క్యాన్సర్‌పై అవగాహన అవసరం

చిల్లకూరు: క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఆడిటర్ సూరానేని రామచంద్ర రావు తెలిపారు. మండలంలోని బూదనం ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం తిరుపతికి చెందిన టాటా క్యాన్సర్ కేర్ ఆస్పత్రి సౌజన్యంతో తిరుమల పాల డెయిరీ వారి సహకారంతో క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం, ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. తిరుమల డెయిరీ హెచ్‌ఆర్ హరనాథ్‌రెడ్డి, టాటా ట్రస్టు వైద్యులు బార్గవ్, వైఎస్సార్‌సీపీ నాయకులు మైలాం శ్రీనివాసులరెడ్డి, ఆర్గనైజర్ రెడ్డి కుమారి, మస్తాన్, చెంచుక్రిష్ణయ్య పాల్గొన్నారు.

నేటికీ దారిలేదు

సూళ్లూరుపేట: పేర్నాడు దీవుల్లోని పాటిమిట్టకు నేటికీ దారి లేదని ఆ గ్రామ గిరిజనులు యానాది సంక్షేమ సంఘం సభ్యులకు వివరించారు. బుధవారం పాటిమిట్టలో యానాదుల సంక్షేమ సంఘం సభ్యులు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారికి తమ సమస్యలు విన్నవించుకున్నారు. దీనిపై స్పందించిన ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసీ పెంచలయ్య మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేసి, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లతామని హామీ ఇచ్చారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వై రమేష్, పీ శ్రీనివాసరావు, సీహెచ్ ఉష, ఐ రమ్య పాల్గొన్నారు.

మోహినీ అవతారంలో సీతారాములు



గరుడ వాహనంపై ఊరేగుతున్న శ్రీరాముడు, ప్రత్యేక పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ

గూడూరు: పట్టణంలోని కోనేటిమిట్టలో ఉన్న కోదండ రామాంజనేయస్వామి ఆలంయలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం స్వామివారు ఉదయం మోహినీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం గరుడవాహనసేవ నిర్వహించారు. శ్రీశివ లలితా భరత నాట్య కళాక్షేత్ర విద్యార్థులు భరత నాట్యం, జానపద నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. వారికి ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమానికి బట్టా శ్రీనివాసులు, కృష్ణమ్మ ఉభయకర్తలుగా వ్యవహరించారు. సాయంత్రం నిర్వహించిన గరుడ సేవకు రవిస్వామి, రేవతి ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఆలయ కమిటీ చైర్మన్ తాల్లూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

వేడుకగా సీతారాములు కల్యాణోత్సవం

వెంకటగిరి: పట్టణంలోని ఉపాధ్యాయనగర్‌లో ఉన్న శ్రీరామ మందిరంలో బుధవారం నవమి ఉత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణోత్సవం కనుల పండువగా నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని వీక్షించి మొక్కులు చెల్లించుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, వైస్‌చైర్మన్ సీహెచ్ ఉమామహేశ్వరి, విప్ పూజారి లక్ష్మి, 9వ వార్డు కౌన్సిలర్ కందాటి కళ్యాణి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


సీతారాములు కల్యాణం జరుపుతున్న అర్చకులు

సిద్ధవరంలో..

రాపూరు: మండలంలోని సిద్ధవరంలో బుధవారం సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. రాత్రి ఘనంగా గ్రామోత్సవం జరిపారు. కలపాటి మధుసూదన్‌రెడ్డి, హరనాథ్‌రెడ్డి ఉభయకర్తలుగా వ్యవహరించారు.

నాయుడుపేటలో..

నాయుడుపేటటౌన్: పట్టణంలోని బజారువీధిలో ఉన్న రామాలయంలో సీతారాముల కల్యాణోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయ చైర్మన్ గంధం శెట్టి మోహన్, స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. రాయాలయట్రస్టీ సభ్యులు గాధంశెట్టి బాస్కర్, ఆవుల లోకేష్ యాదవ్, పాలేటి మస్తానమ్మ, ఓరుగంటి శ్రీలత, దొర్నాదుల చెంచు చంద్రశేఖర్, పెళ్లకూరు పోలమ్మ తదితరులు పాల్గొన్నారు.